


# మనం

చిత్తూరు | తిరుపతి

4 పేజీలు

మంగళవారం 28 - ఏప్రిల్ - 2026





# మే 5 నుండి 13 వరకు శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర

**అంగరంగ వైభవంగా జాతర నిర్వహణకు చర్యలు చేపట్టండి**

**వివిధ శాఖల సమన్వయంతో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి**

**వివిఐపి లకు ఉదయం 6 నుండి 8, మద్యాహ్నం 3 నుండి 5 గం.ల మధ్య దర్శనానికి అవకాశం: జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బందోబస్తు ఏర్పాటు:ఎస్ పి ఎల్. సుబ్బరాయుడు**









తిరుపతి, ఏప్రిల్ 27,మనం న్యూస్: మే 5 తేదీ నుంచి 13 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పి ఎల్ సుబ్బరాయుడు, జె సి ఆర్. గోవిందరావు, తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానం బోర్డు ఛైర్మన్ ఎన్. మహేష్ యాదవ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బ్యూటిఫికేషన్ మరియు గ్రీనరీ కార్పొరేషన్ ఛైర్మన్ సుగుణమ్మ లతో కలసి తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 5 తేదీ నుంచి 13 వ తేదీ వరకజరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరకు వేలాదిగా భక్తులు అమ్మవారి దర్శనం కోసం తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీకి తగినట్లు సౌకర్యాలను కల్పించాలన్నారు. అలాగే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా దర్శన సౌకర్యాలు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఈ ఏడాది సమర్థవంతంగా ఏర్పాట్లను చేపట్టాలని అధికారులకు సూచించారు. జాతర సందర్భంగా శానిటేషన్ నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్యూ లైన్ నియంత్రణ, పట్టణంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. వాటిని కంట్రోల్ రూంతో అనుసంధానం చేసుకుని పర్యవేక్షించాలన్నారు. పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు, అంబులెన్స్ లు అందుబాటులో ఉంచాలన్నారు. తాగునీరు, మజ్జిగ అందించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ఫైర్ సేఫ్టీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, రవాణా సౌకర్యం తదితర అంశాలపై ప్రణాళిక బద్దంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. శానిటేషన్, మొబైలు పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాట్లపై నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాతర సందర్భంగా తిరుపతి పట్టణంలో పండుగ వాతావరణం ప్రతిబింబించేలా విద్యుదీకరణ, పుష్పాలంకారణ చేపట్టాలని టిటిడి అధికారులకు సూచించారు. సామాన్య భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వివిఐపి లకు ఉదయం 6 నుండి 8, మద్యాహ్నం 3 నుండి 5 గం. ల మధ్య దర్శనానికి అవకాశం కల్పించడం జరిగిందని ఆ సమయం లోనే వారు దర్శనానికి రావాల్సి ఉంటుందన్నారు. తాతయ్య గుంట గంగమ్మ దేవస్థాన బోర్డు మెంబర్లకు ప్రత్యేక ఐడి కార్డులు జారీ చేయాలన్నారు. విశ్వరూప దర్శనం రోజున అమ్మవారిని తీర్చిదిద్దే సాంప్రదాయ వంశీకులు మరియు పేరంటాళ్లకు ప్రత్యేక డ్రస్ కోడ్ ను రూపొందించి ఇవ్వాలన్నారు. పట్టణ ప్రధాన కూడళ్లలో విద్యుత్ దీపాలతో అమ్మవారి ప్రతిమలను రూపొందించి ఆర్చ్ లుగా ఏర్పాటుచేయాలన్నారు. జాతర నిర్వహణ విజయవంతంగా జరిగేలా ఒక ప్రత్యేక వాట్స్ అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు, దేవస్థానం ఛైర్మన్, ఇతర అధికారులు ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనల మేరకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్ పి ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ గంగ జాతరలో భక్తులు తొందరగా, సరళంగా అమ్మవారి దర్శనం చేసుకుని వెళ్ళేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారికి పొంగల్లు సమర్పించే వారికి ప్రత్యేక దారి ఏర్పాటు చేయాలన్నారు. పొంగల్లు పెట్టేందుకు ఒక ప్రదేశాన్ని నిర్దేశించాలన్నారు. టిటిడి వారిని సంప్రదించి బ్యాటరీ వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నడవలేని భక్తులకు వీల్ చైర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. బ్యారికేడింగ్ సక్రమంగా ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు రద్దీని పర్యవేక్షిస్తూ క్యూలైన్ లను నిర్వహించాలన్నారు. పోలీస్, రెవెన్యూ ఇతర శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకుని గంగ జాతరను విజయవంతం చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికలు రూపొందించి పాత్రికేయుల ద్వారా ప్రజలకు తెలియజెప్పాలన్నారు.

తాతయ్య గుంట గంగమ్మ దేవస్థాన ఛైర్మన్ ఎన్. మహేష్ యాదవ్ మాట్లాడుతూ అధికార యంత్రాంగం సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని కోరారు. సెంట్రల్ పార్క్ నుండి తుడా కార్యాలయం వరకు చలువ పందిల్లు, పెండాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆలయ కమిటీని ఏర్పాటు చేసినందున జాతర నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులకు పూర్తి సహాయ సహకారాలను అందిస్తామన్నారు.

**గంగమ్మ జాతర ఉత్సవములు వివరాలు**

మే 5 మంగళవారం చాటింపు, 6వ తేదీ బుధవారం బైరాగి వేషశీ, 7 వ తేది గురువారం బండ వేషశీ, 8వ తేది శుక్రవారం తోటి వేషశీ, 09 వ తేది శనివారం దొర వేషం, 10 వ తేదీ ఆదివారం మాతంగి వేషం, 11 వ తేది సోమవారం సున్నపు కుండలు, 12 వ తేది మంగళవారం గంగమ్మ జాతర సప్పరం, పేరంటాళ్ల వేషం, మే 13 వ తేది బుధవారం విశ్వరూప దర్శనం ఉంటుందని అందుకు తగినట్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో ఈఓ జయ కుమార్, అడిషనల్ ఎస్ పి రవి మనోహరాచారి, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ శారదా దేవి, డిస్ట్రిక్ట్ ఎండోమెంట్ ఆఫీసర్ రామకృష్ణ, డి ఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ఆర్ డి ఓ రామ్మోహన్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ రమణయ్య, పాలక మండలి సభ్యులు, ఆర్ టి సి డి వి ఎం విశ్వనాథ్, టిటిడి అధికారులు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో బిగ్ క్యాంటీన్లను వీలైనంత త్వరగా భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలి

**బిగ్ క్యాంటీన్ల నిర్వాహకులకు అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదేశం**



**తిరుమల, ఏప్రిల్ 27,మనం న్యూస్: :** వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమలలోని బిగ్ క్యాంటీన్ల ఆధునీకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి బిగ్ క్యాంటీన్ల నిర్వాహకులను ఆదేశించారు. తిరుమలలోని శ్రీ పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం ఆయన బిగ్ క్యాంటీన్ల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీ పాలసీ ప్రకారం నిర్ణయించిన ధరలకే ఆహార పదార్థాలను భక్తులకు విక్రయించాలని ఆదేశించారు. హోటళ్లలో సాంప్రదాయ ఆహారం మాత్రమే విక్రయించాలని, హోటల్ సిబ్బంది తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలని చెప్పారు. హోటళ్లలో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం జనతా క్యాంటీన్ల నిర్వాహకులతో అదనపు ఈవో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం భక్తులకు అందుబాటు ధరలో ఆహారాన్ని విక్రయించాలని చెప్పారు. నంతరం కాటేజీ డోనార్ స్కీమ్ ద్వారా తిరుమలలో విశ్రాంతి గృహాలు నిర్మిస్తున్న దాతలతో అదనపు ఈవో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి మే 15లోపు విశ్రాంతి గృహాలను టీటీడీకి అప్పగించాలని తెలిపారు. అదేవిధంగా తిరుమలలో నూతనంగా నిర్మిస్తున్న ప్రతి విశ్రాంతి గృహంలో జనరేటర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశాల్లో టీటీడీ జేఈవో (ఆరోగ్యం&విద్య) డాక్టర్ శరత్, డిప్యూటీ ఈవోలు వేంకటేశ్వర్లు, భాస్కర్, సోమన్నారాయణ, డీఈ చంద్ర శేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గంటల తరబడి పెట్రోల్ బంకుల వద్ద వేచి ఉన్న వాహనదారులు

**అన్నం వండాలన్న గ్యాస్ ఉండాలి--బండి నడవాలన్న పెట్రోల్ ఉండాలి:**





**పూతలపట్టు ఏప్రిల్ 27 మనం న్యూస్** :పెట్రోల్ బంకుల వద్ద గంటల తరబడి పెట్రోల్ డీజిల్ కోసం వాహనదారులు అవస్థలు పడుతున్నారు సోమవారం ఉదయం నుంచి పెట్రోల్ కోసం వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న పూతలపట్టు మండలంలో బందార్లపల్లె రంగంపేట క్రాస్ నందు రెండు కొత్తకోట రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ఒక పెట్రోల్ బంక్ ఉన్నది మొత్తం నాలుగు పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు ఉదయం నుంచి అధిక సంఖ్యలో వెళ్లి పెట్రోల్ కొట్టించమని పెట్రోల్ బంకు నడుపుతున్న వారిని విచారించగా ఒక స్కూటర్కు 200 రూపాయలు ట్రాక్టర్కు 500 రూపాయలు రెండు వేల వరకు ఉస్తామన్నారు అయితే స్కూటర్ దారులు కువాహనంలో మాత్రమే పెట్రోల్ పోస్తామని బాటిల్ నందు పోసేవ్వమని తెలియజేశారు చిత్తూర నుండి పూతలపట్టు మీదగా అమరావతి వెళ్ళాలన్నా తిరుపతి నందు పుణ్యక్షేత్రాలు అయిన తిరుమల తిరుపతివెంకటేశ్వర స్వామి దేవాలయం కాళహస్తి దేవాలయం ఉన్నది ప్రజలు ప్రతినిత్యం వేల సంఖ్యలో రహదారి ద్వారా స్కూటర్లో నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణాల కొనసాగిస్తూ ఉంటారు అయితే పెట్రోలు వాహనదారులకు సరిపోయేంత పెట్రోల్ డీజల్ ఇవ్వకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు కొంతమంది పెద్ద పెద్ద డ్రమ్ముల ద్వారా పెట్రోల్ తీసుకెళ్తున్నారు సామాన్య మానవులైన చిన్న చిన్న వాహనా దారులు అలాంటి వాటికి పెట్రోల్ దొరక్క చాలా ఇబ్బందులు పడుతున్నారు విషయం తెలుసుకున్న పూతలపట్టు తాసిల్దార్ రమేష్ బాబు రంగంపేట రాసమీపాన ఉన్న ఒక పెట్రోల్ బంకును సందర్శించారు ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న సిబ్బందిని బంక్ యజమానిని పెట్రోలు కొరత ఏర్పడకుండా వారికి సూచించారు పూతలపట్టు లోనే హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద పేట్రోలో డీజిల్ కోసం బార్లు తీరుతున్నారు గంటల తరబడి వాహనదారులు ఎదురుచూస్తూ ఉన్నారు సేవలు ఎలాంటి అంతరాయం కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని పెట్రోల్ బంకు యజమానులకు తాసిల్దార్ రమేష్ బాబు సూచించారు ఎక్కడైనా నిర్లక్ష్యం వల్ల ప్రయాణానికి అసహ్యకరం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వారిని హెచ్చరించారు ఏదేమైనాప్పటికీ ప్రజలు వాహదారులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉన్నారు గత రెండు నెలలుగా గ్యాస్ కొరత ఉండడంతో మన ఇబ్బందులను ఎదుర్కొన్నారు గ్యాస్ సరఫరా ఇప్పుడిప్పుడే ఒక కొలికే వచ్చే లోపల పెట్రోల్ కష్టాలు మొదలైంది పెట్రోల్ డీజిలతో ప్రజలు తలలు పట్టుకుంటున్నారు.

## ఘనంగా అమరావతి ప్రభువు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266వ జయంతి





**నింద్ర, ఏప్రిల్ 27** : అమరావతి ప్రభువు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266వ జయంతిని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నింద్ర మండలం ఎంపీడీవో కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ప్రజాహిత పాలన, ధార్మికత, అభివృద్ధి దృక్పథం నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజ సంక్షేమం కోసం ఆయన చూపిన దారిని అనుసరించడం అవసరమని తెలిపారు. వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు (27 ఏప్రిల్ 1761 17 ఆగస్టు 1817) ఆంధ్రదేశ చరిత్రలో అపూర్వమైన జమీందారు, పరిపాలనలో దిట్ట అన్నారు. గుంటూరు, కృష్ణా ప్రాంతాలను సమర్ధంగా పరిపాలిస్తూ శాంతి భద్రతలను బలోపేతం చేసి ప్రజల విశ్వాసాన్ని పొందారని చెప్పారు. ఆయన పాలనలో వ్యవసాయం విస్తృతంగా అభివృద్ధి చెందిందన్నారు. అమరావతిని రాజకీయ, సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దిన మహానుభావుడిగా ఆయన చరిత్రలో చిరస్థానం సంపాదించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిలో విశేష పాత్ర పోషించడంతో పాటు మంగళగిరి, చెబ్రోలు, పొన్నూరు ప్రాంతాల్లో మూడు వందలకు పైగా దేవాలయాలను నిర్మించి, పునరుద్ధరించారన్నారు. 108 దేవాలయాలలో ఒకేసారి ధ్వజస్తంభాలను ప్రతిష్ఠించి అరుదైన చరిత్ర సృష్టించారని తెలిపారు. వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ప్రజాహిత పాలన, న్యాయబద్ధత, పారదర్శకతకు ప్రతీకగా నిలిచారని అభిప్రాయపడ్డారు. డిఆర్ఓ మోహన్ కుమార్ మాట్లాడుతూ ఆయన చసిన సేవలు నేటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తూ సమాజ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ .రాజేంద్రన్, ట్రైనింగ్ కలెక్టర్ వెంకటేష్, నగిరి ఆర్డీవో అనుపమ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.20 లక్షలు విరాళం



**తిరుమల, ఏప్రిల్ 27,మనం న్యూస్:** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు కుమార్తె ఆముక్త మరియు కుమారుడు అవనీష్ టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు చెరో రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు..

## తిరుమలకు చేరుకున్న ఉపరాష్ట్రపతి సి.పి.రాధకృష్ణన్



**తిరుమల, ఏప్రిల్ 27,మనం న్యూస్:** భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ సోమవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహానికి చేరుకున్న ఉప రాష్ట్రపతికి టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు రామ్మూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## అమరావతి రూపకర్త రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు



**పుత్తూరు ఏప్రిల్ 27 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు గారు అమరావతిని నిర్మించిన మహనీయుడిగా కీర్తి ప్రతిష్టలు పొందారని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని రూపకర్త రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు గారి జయంతి రోజు ఏప్రిల్ 27వ తేదీని రాష్ట్ర పండుగ గా జరుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ అమరావతి నగరాన్ని నిర్మించడంతోపాటు అనేక దేవాలయాలను కూడా వెంకటాద్రి నాయుడు నిర్మించారని అన్నారు. ఆయన పాలనలో వ్యవసాయం, వాణిజ్యం, గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడం వల్ల మంచి పాలకుడిగా పేరు తెచ్చుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి తెలిపారు. రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు దానధర్మాలను చేసి,కళలను సాహిత్యాన్ని ఆదరించి, శాంతి భద్రతలను కాపాడి ప్రజలను రక్షించడం వల్ల మన రాష్ట్రానికి కీర్తిప్రతిష్టలు తెచ్చారని ఇతర వక్తలు తెలిపారు... ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ జి. కోటేశ్వరయ్య, డాక్టర్ మన్యం నరసింహులు మరియు ఏ. నాగేశ్వరరావు, డాక్టర్ పి.వరలక్ష్మి, డాక్టర్ జి. తిరుమలయ్య, డాక్టర్ పి. గాయత్రి, డాక్టర్ కె. శ్రీదేవి,డాక్టర్ షర్మిల , డాక్టర్ సురేష్ తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వదంతులను నమ్మవద్దని విజ్ఞప్తి.

- జిల్లాలో అవసరానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నట్లు స్పష్టం.
- ఈ సాయంత్రానికి అన్ని పెట్రోల్ బంకులు పూర్తిస్థాయిలో పనిచేయనున్నాయి.
- అవసరానికి మించి ఇంధనం తీసుకోవడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడుతున్నట్లు గుర్తింపు.
- సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక.



**తిరుపతి, ఏప్రిల్ 27, మనం న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపిఎస్., గారు తిరుపతి నగరంలో పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వదంతులపై స్పందించారు. ప్రజలందరూ సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అవసరానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తిరుపతి పరిధిలో ఉన్న 189 పెట్రోల్ బంకుల్లో కేవలం 26 బంకులు మాత్రమే తాత్కాలికంగా డ్రై అవుట్ అయ్యాయని, వాటికి కూడా ఈరోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్యలో ఇంధనం సరఫరా చేయబడుతుందని తెలిపారు. ఈ సాయంత్రానికి అన్ని పెట్రోల్ బంకులు పూర్తిస్థాయిలో పనిచేయనున్నాయని వెల్లడించారు. అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవడం వల్ల కృత్రిమ డిమాండ్ ఏర్పడి కొన్ని ప్రాంతాల్లో క్యూలైన్లు కనిపిస్తున్నాయని, ప్రజలు తమ అవసరానికి సరిపడా మాత్రమే ఇంధనం వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరిస్తూ, సోషల్ మీడియాలో ఎవరైనా వదంతులు వ్యాప్తి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు.

# బధిరులకు ఆశాకిరణంగా టిటిడి విద్యాసంస్థలు

**ప్రవేశాలకు ఆహ్వానం దరఖాస్తులకు గడువు జూన్ 01**

**నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి**




**తిరుపతి(టిటిడి), ఏప్రిల్ 27,మనం న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ బధిరోన్నత పాఠశాల, ఎస్వీ బధిరుల జూనియర్ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 01, 2026 వరకు స్వీకరిస్తారు.తిరుపతి, భీమవరం, వరంగల్ ప్రాంతాల్లోని ఈ విద్యాసంస్థల్లో చేరదలచిన బధిర విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులను సెలక్షన్ కమిటీ ఎంపిక చేస్తుంది. ప్రతి ఏడాది 1వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో నిబంధనల ప్రకారం ప్రవేశాలు కల్పించబడతాయి. ఇతర తరగతుల్లో ఖాళీల మేరకు ప్రవేశాలు ఉంటాయి.తిరుపతిలో 1వ తరగతి చేరాలనుకునే అభ్యర్థులకు, 2వ తరగతి నుండి 9 వ తరగతి వరకు ఖాళీలను బట్టి ప్రవేశాలు కల్పిస్తారు. సదరు తరగతులతో పాటు ఇంటర్మీడియట్ మెదటి సంవత్సరం ప్రవేశాలకు తిరుపతి కళాశాల లేదా వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తులను తిరుపతి ఎస్వీ బధిరుల జూనియర్ కళాశాల నుండి నేరుగా పొందవచ్చు లేదా www.tirumala.orgను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను ఇంఛార్జి ప్రిన్సిపాల్, ఎస్వీడిఎఫ్, అలిపిరి, తిరుపతి 517501 చిరునామాకు పంపాలి.ఎస్వీ బధిరోన్నత పాఠశాల, ఎస్వీ బధిరుల జూనియర్ కళాశాల నేపథ్యం తిరుపతి అలిపిరి సమీపంలో టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎస్వీ బధిరోన్నత పాఠశాల మరియు ఎస్వీ బధిరుల జూనియర్ కళాశాల బధిర విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాలను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. జూలై 25, 1974 సంవత్సరంలో 17 మంది బధిర విద్యార్థులతో అప్పట్లో టిటిడి ఛైర్మెన్ సి. అన్నారావు ప్రారంభించారు. దశలవారీగా తరగతులను పెంచుకుంటూ ప్రస్తుతం 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు శ్రీ వేంకటేశ్వర బధిరోన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ లో హెచ్.ఈ.సీ, సీఈసీ గ్రూప్ లతో శ్రీ వేంకటేశ్వర బధిరుల జూనియర్ కళాశాలను (2008 నుండి) టిటిడి నిర్వహిస్తోంది. విద్యతో పాటు డ్రాయింగ్, టైలరింగ్, బుక్ బైండింగ్ , యోగ లాంటి నైపుణ్య వృత్తులలో శిక్షణ ఇస్తోంది. ప్రస్తుతం తిరుపతిలోని ఎస్వీ బధిరోన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 231 మంది బధిర విద్యార్థిని, విద్యార్థులు, ఎస్వీ బధిరుల జూనియర్ కళాశాలలో 162 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరంలో 1985 ఏడాది నుండి, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ లో 1987 ఏడాది నుండి బధిర విద్యార్థుల కోసం పాఠశాలలను ప్రారంభించారు. ప్రస్తుతం భీమవరంలో 80 మంది, వరంగల్ లో 166 మంది బధిర విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.ఎస్వీ బధిరోన్నత పాఠశాల, ఎస్వీ బధిరుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులయ్యారు. టిటిడి ప్రతి ఏడాది బధిర విద్యార్థిని విద్యార్థుల పురోగతి కోసం సుమారు రూ.3.50 కోట్లు పైచిలుకు ఖర్చు చేస్తోంది. ఏడాదికోసారి తిరుపతి, తిరుమల ఆలయాలకు తీసుకెళ్తారు. టిటిడి బధిరోన్నత పాఠశాల, ఎస్వీ బధిరుల కళాశాల యందు విద్యను అభ్యసించిన విద్యార్థిని, విద్యార్థులు టిటిడిలో పలు విభాగాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు. ఈ సంస్థల ద్వారా బధిర విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, భోజనం, వైద్య సంరక్షణ, సంకేత భాష ఆధారిత బోధన, నైతిక విలువలు మరియు వృత్తి నైపుణ్యాల అభివృద్ధిలో శిక్షణ అందిస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఆధునిక బోధనా పద్ధతులు, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల ద్వారా విద్యార్థులను స్వావలంబన దిశగా తీర్చిదిద్దుతూ సమాజంలో సమాన అవకాశాలు కల్పించడమే ఈ సంస్థల లక్ష్యం. బధిర విద్యార్థులకు ఒక ఆశాకిరణంగా నిలుస్తున్న ఈ విద్యాసంస్థలు టిటిడి సేవా సంకల్పానికి స్పష్టమైన నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# రీ సర్వే నిర్వహించినప్పుడు ఎలాంటి తప్పులు చేయరాదు

**ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**ఈరోజు స్వీకరించిన వినతులను 14రోజులలోపు పరిష్కరించాలి**

**ఆర్డిఓ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్**

**నింద్ర, ఏప్రిల్ 27:** ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో ఎలాంటి పక్షపాత ధోరణ వహించకూడదు అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నింద్ర మండలం వీణా కార్యాలయం నందు నిర్వహించిన ా+=ూ కార్యక్రమం అమల లో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొని ప్రజల నుంచి వినతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి 97 వినతలు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు, ఈ కార్యక్రమంలోజిల్లా జాయింట్ కలెక్టర్ ూ.రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ బన్న వెంకటేష్, ఐ=ూ మోహన్ కుమార్, =ఙూ నగరి అనుపమ, జిల్లాలో ఉన్నత స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ా+=ూ కార్యక్రమానికి మూడు నెలలుగా అర్జీల తాకిడి తగ్గి మొఖం పట్టిందన్నారు ప్రతిరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పలు సమస్యలు ప్రజలు సుమారు 100 వినతులు స్వీకరించుచున్నామని వాటిని తగ్గించడానికి మండల స్థాయిలోా+=ూ కార్యక్రమం అమలు చేయుచున్నామని తెలిపారు అందులో భాగంగా ఈరోజు నింద్ర మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించుచున్నామని పేర్కొన్నారు.మండలాలలో ఎవరెవరు దగ్గర ఫైల్ పెండింగ్లో ఉన్నాయనేది ఎమ్మార్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించుకుని వాటి నివేదికలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

ఎ=ూ కార్యదర్శులు తమ గ్రామ స్థాయిలో పారదర్శకంగా, పక్షపాతం లేకుండా సమస్యలను పరిష్కరించాలని, గతంలో జరిగిన లోపాలు ఉండకూడదని సూచించారు. చిన్న సమస్యలను స్థాయిలోనే పరిష్కరించగలిగితే పెద్ద సమస్యలు రాక ముందే నియంత్రించవచ్చు అని పేర్కొన్నారు. గ్రామాలలో మండల సర్వేలు, వీఆర్వోలు, భూసమస్యలనుపరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలని ఆదేశించారు, రీ సర్వే నిర్వహించినప్పుడు పారదర్శకంగా మీరు నిర్వర్తించాలని ఆదేశించారు, ఈరోజు స్వీకరించిన వినతులలో అధిక శాతం రెవెన్యూ సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారని తెలిపారు, సర్వే చేసినప్పుడు అర్జీదారుడు కి ఎండార్స్మెంట్ ఇవ్వాలి, క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు గ్రామ సభ నిర్వహించి రీసర్వ్ పూర్తిచేయాలని ఆదేశించారు, నగిరి, నింద్ర, విజయపురం, కార్వేటినగరం, పాలసముద్రం మండలాలలో రీ సర్వే పనులు వేగవంతం చేయాలని, కొప్పెడు ప్రాంతంలో రీ సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈరోజు స్వీకరించిన వినతులను 14 రోజుల్లోపు పరిష్కరించాలని అందుకు ఆర్డిఓ నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు, గ్రామ, సచివాలయం వారిగా జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులు రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం PGRS కార్యక్రమం ద్వారా ప్రజల సంతృప్తి స్థాయి90% ఉండే విధంగా కార్యక్రమాలు అమలు చేయుచున్నదని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా , డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

**చిత్తూరు జిల్లా,నింద్ర మండలంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ ద్వారా జిల్లా కలెక్టర్ కు అందిన ఫిర్యాదులలో కొన్నిటి వివరాలు**

**ఆలకించి దయచూపండయ్యా..!**

వ్యయప్రయాసలకోర్చి వచ్చాం బాధితుల వేడుకోలు



1. చిత్తూరు జిల్లా,నింద్ర మండలం, పదిరి గ్రామం లో నివాసం వుంటున్న పి. సుబ్రమణ్యం. పదిరి గ్రామం నుండి బుచివనతండ గ్రామం వరకు ఉన్న రహదారికి ఇరువైపులా చౌడు భూములు ఉన్నాయి. వర్షాకాలంలో, ఈ చౌడు నేల మార్గం గుండా పొలాల నుండి పంటలను రవాణా చేయడంలో మేము తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. అందువల్ల, దయచేసి BT రోడ్ మంజూరు చేసి నిర్మించవలసిందిగా కలెక్టర్ ని కోరగా... SE PR అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించవలసిందిగా ఆదేశించడం జరిగినది.



2. నింద్ర మండలం, ఏలకతూరు గ్రామంలో నివసిస్తున్న ఎం. సుబ్రమణ్యం. నింద్ర మండలం, ఏలకతూరు గ్రామం, ఏలకతూరు రెవెన్యూ పరిధిలో, సర్వే నెం 132-2ూ కింద 0.08 సెంట్లు మరియు 132-3A కింద 0.21 సెంట్లు నా మాన్యువల్ పాస్‌బుక్‌లో గతంలో నమోదు చేయబడ్డాయి. కానీ ప్రస్తుతం, 0.21 సెంట్ల విలువ గల 132-3ూ మాత్రమే కనిపిస్తోంది. 0.08 సెంట్ల 132-2ూ కనిపించడం లేదు. అందువల్ల, నేను వినతిపత్రం ఇచ్చినా ఈ సమస్య పరిష్కారం కాలేదు. అందువల్ల, దయచేసి తప్పిపోయిన 0.08 సెంట్ల భూమిని చేర్చడానికి రికార్డులలో సవరణ చేసి కొత్త పాస్ బుక్ ఇపించ వలసింది కలెక్టర్ ని కోరగా కలెక్టర్ ఏలకతూరు ఎమ్మార్వో ని సమస్యను పరిష్కరించవలసిందిగా ఆదేశించినారు.



3. నింద్ర మండలం, ఏలకతూరు గ్రామంలో నివాసి P నవనీతమ . నింద్ర మండలం ఏలకతూరు గ్రామంలో సర్వే నంబర్ 310/2లో 1.00 ఎకరం భూమికి నేను, శేషయ్య కుమారుడు గోవిందయ్య అనే వ్యక్తి యజమాని. అసలు యజమాని మరణించినందున, సదరు భూమిని నా పేరు మీదకు బదిలీ చేసి ఈ భూమి యొక్క పాస్ బుక్ ఇప్పించవలసిందిగా కలెక్టర్ గారు కలెక్టర్ గారు సంబంధిత ఎమ్మార్వో ను ఆదేశించడం జరిగినది.



4. కార్వేటి నగరం మండలం, గొల్ల కండ్రిగ గ్రామంలో నివసిస్తున్న T. తనూజ. నాకు 90% వైకల్యం ఉంది, మంచానికే పరిమిత మయ్యారు, ప్రస్తుతం 6000 పెన్షన్ పొందుతున్నారు, పెన్షన్ పెంచమని అభ్యర్థిస్తున్నారు. కావున వికలాంగుల పెన్షన్ ఇప్పించ వలసిందిగా కలెక్టర్ ని కోరగా కలెక్టర్ డి ఆర్ డి ఏ అధికారులను సమస్యను పరిష్కరించవలసిందిగా ఆదేశించినారు.



5. నింద్ర మండలం,నింద్ర గ్రామ నివాసి ఎం. సీరలమ్మ, C/O M. అశోక్. నేను సుమారు 20 సంవత్సరాలుగా నింద్రా గ్యాస్ స్టేషన్ దగ్గర ఉన్న ఇంట్లో నివసిస్తున్నాను. మా ఇంటికి పట్టా లేదు. ఈ విషయమై నేను అధికారులకు పలు మార్లు వినతిపత్రాలు సమర్పించాను. అయితే, ఎలాంటి స్పందన రాలేదు. అందువల్ల, మేము ప్రస్తుతం నివసిస్తున్న ఇంటికి దయచేసి పట్టా మంజూరు చేసి ఇప్పించవలసిందిగా కలెక్టర్ ని కోరగా కలెక్టర్ నింద్ర మండల ఎమ్మార్వో ని సమస్యను పరిశ్రమించవలసిందిగా ఆదేశించినారు.

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరతపై వదంతులు నమ్మవద్దు

# జిల్లాలో తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయి

**ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాంలి**

**:జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**



**తిరుపతి, ఏప్రిల్ 27:** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతుల నేపథ్యంలో కొన్ని పెట్రోల్ బంకుల వద్ద భారీ క్యూలు ఏర్పడినప్పటికీ, జిల్లాలో ఇంధన కొరత లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.గత రెండు మూడు రోజులుగా కొంతమంది బల్క్ వినియోగదారులు రిటైల్ అవుట్లెట్లలో ఇంధనం కొనుగోలు చేయడం, అలాగే సోషల్ మీడియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా రాబోయే రోజుల్లో కొరత ఏర్పడుతుందన్న తప్పుడు ప్రచారం వల్ల ఒకేసారి డిమాండ్ పెరిగిందన్నారు. దీనివల్ల కృత్రిమంగా డిమాండ్‌సప్లై మధ్య తాత్కాలిక అసమతౌల్యం ఏర్పడిందని తెలిపారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమై రెవెన్యూ, సివిల్ సప్లైస్, పోలీస్ శాఖలతో కలిసి అన్ని పెట్రోల్ బంకులను తనిఖీ చేసిందన్నారు. ప్రజలకు తగిన భరోసా కల్పిస్తూ, జిల్లాలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని వివరించామని చెప్పారు.జిల్లాలోని మొత్తం 189 పెట్రోల్ బంకుల్లో తాత్కాలికంగా మూతపడిన 26 బంకులకు సాయంత్రం నాటికి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి బంకు వద్ద పోలీస్, రెవెన్యూ సిబ్బందిని మోహరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ చేపట్టామన్నారు.కలెక్టరేట్‌లో 24×7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి హెచ్పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్, నయారా, రిలయన్స్ సంస్థల జిల్లా ప్రతినిధులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నామని, తిరుమలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అక్కడి రెండు బంకులకు అదనపు సరఫరాలు పంపించామని, అలాగే నాయుడుపేట, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో వ్యవసాయ అవసరాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, డీజిల్ జనరేటర్లకు ప్రాధాన్యతా క్రమంలో ఇంధనం అందిస్తున్నామని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి ప్రజల్లో ఆందోళన సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, జిల్లాలో తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని, అనవసరంగా పెట్రోల్ బంకుల వద్ద క్యూలలో నిలబడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ....జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలపై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లాలో అవసరానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.జిల్లాలోని మొత్తం 189 పెట్రోల్ పంపుల్లో ప్రస్తుతం కేవలం 26 పంపుల్లో మాత్రమే తాత్కాలికంగా సరఫరా అంతరాయం ఏర్పడిందని తెలిపారు. ఆ పంపులకు కూడా ఈరోజు సాయంత్రం 3 నుండి 4 గంటల మధ్యలో సరఫరా చేరేలా చర్యలు తీసుకున్నామని, సాయంత్రం నాటికి అన్ని పెట్రోల్ పంపులు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని వెల్లడించారు. ప్రజలు అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని, అలా చేయడం వల్ల కృత్రిమంగా డిమాండ్ పెరిగి కొన్ని చోట్ల క్యూలు ఏర్పడే పరిస్థితి వస్తుందని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అవసరానికి తగినంత మాత్రమే వినియోగించి సహకరించాలని కోరారు. ఇంధన సరఫరాపై ఎటువంటి కొరత లేదని, జిల్లాలో తగినంత నిల్వలు ఉన్నాయని మరోసారి స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



# మామిడిలో పిందె,కాయ రాలుడు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**ఎండలకు అప్రమత్తతో మామిడి సంరక్షణ చర్యలు- శాస్త్రవేత్త సుధాకర్**

**తిరుపతి ఏప్రిల్ 27 మనం న్యూస్** : మామిడిలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆలస్యంగా వచ్చిన పూత పిందెలు కట్టినప్పటికి వేసవి ఆరంభంలోనే ఉష్ణోగ్రతలు పెరగటంతో ఎండలను తట్టుకోలేక పిందె, కాయ రాలుడు ఎక్కువ వున్నట్టుగా తెలిపారు. అలాగే పోషక లోపాలు, చీడపీడలు లేకుండా అధిక నాణ్యమైన దిగుబడులను పొందుటకు అనుసరించాల్సిన మెళకువలు తెలియజేశారు. ప్రస్తుత వేడి వాతావరణ పరిస్థితులలో మామిడిలో పింద రాలుడును నివారించుటకు ప్లానోఫిక్స్ 0.2మి.లీ, మల్టి-కె 10గ్రాములు, కాల్షియం నైట్రేట్ 5గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే కాయ దశలో తేనె మంచు పురుగు, తామర పురుగు, నల్ల మచ్చ మరియు తొడిమ కుళ్ళు తెగులు గమనించినట్లయితే లీటరుకు ఎసిఫేట్ 1.5గ్రాముల + థయోసల్ఫేట్ మిథైల్ 1గ్రా చొప్పున పైన సూచించిన మిశ్రమపు ద్రావణంతో కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. నీటి వసతి గల తోటలలో ప్రతి చెట్టుకు 1.0 కిలో యూరియా, 3 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 0.75 కిలోల పొటాష్ ఎరువులను వేయాలని తెలిపారు. అలాగే, నీలం వంటి ఆలస్యంగా కోతకు రకాలలో ప్రతి చెట్టుకు జింక్ సల్ఫేట్ 150గ్రాముల, బోరాన్ 100గ్రాములు మరియు మెగ్నీషియం సల్ఫేట్ 250గ్రాముల చొప్పున కాయ పెరిగే దశలో వేసినట్లయితే కాయ సైజు, నాణ్యత పెరగడమేగాక కాయ రాలుడు తగ్గి అధిక దిగుబడిని పొందవచ్చునని తెలిపారు. ప్రస్తుత వేడి వాతావరణంలో తగినంత నీటి తడులనివ్వాలని తెలియజేశారు. 150-200గ్రాముల పెరిగిన కాయలకు ఫ్రూట్ కవర్స్ తొడిగి చీడపీడల బెడద నుండి కాపాడుకొని మంచి నాణ్యమైన కాయలను పొందవచ్చునని తెలియజేశారు. అంతేగాక, పక్వ దశలో ఆశించే పండుఈగ నివారణకు 10 చెట్లకు ఒక ఎర బుట్టను ఏర్పాటు చేయాలని చెప్పారు.

# పెట్రోల్ బంకుల సేల్స్ అధికారులతో సమీక్ష సమావేశం

**డిమాండ్ కు తగినట్లు పెట్రోల్, డీజల్ స్టాక్ ను తెప్పించుకోండి**

**కలెక్టర్ వెంకటేశ్వర్**



**తిరుపతి, ఏప్రిల్ 27, మనం న్యూస్:** పెట్రోల్ బ్యాంక్ లలో డిమాండ్ కు తగినట్లు పెట్రోల్ మరియు డీజల్ స్టాక్ తెప్పించుకోవాలని ఐఒసిఎల్,హెచ్ పిసిఎల్,బిపిసిఎల్, నయారా,పెట్రోల్ బంకుల సేల్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఐఒసిఎల్,హెచ్ పి సి ఎల్,బిపిసిఎల్,నయారా,పెట్రోల్ బంకుల సేల్స్ అధికారులతో జిల్లా ఎస్పి ఎల్ సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెట్రోల్ బంక్ ల వద్ద స్టాక్ లేదని బోర్డులు పెడుతున్నారని, అవసరానికి తగినట్లుగా ముందుగా ఆయిల్ ట్యాంకర్ లను తెప్పించుకుని పెట్రోల్ బంక్ ల వద్ద స్టాక్ ఉంచుకోవాలన్నారు. పెట్రోల్ కొరత కారణంగా పెట్రోల్ బ్యాంక్ లు మూతపడే పరిస్థితి ఉండకూడదన్నారు. ప్రజలందరికీ వారి నిత్యావసరాలకు అవసరమైన మేరకు పెట్రోల్ ,డీజల్ ను ఆయిల్ కార్పొరేషన్ ల ద్వారా సమన్వయం చేసుకుని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించుకుంటూ పెట్రోల్, డీజల్ నిల్వలు ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సివిల్ సప్లి అధికారి శేషాచాల రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కనువిందు చేసిన కళ్యాణోత్సవం



**సోమల ఏప్రిల్ 27 మనం న్యూస్ :** సోమల మండలం పొదలకుంట్ల పల్లెలో ఆదివారం రాత్రి నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవం భక్తులను కనువిందు చేసింది. గ్రామంలో నూతనంగా సీతారాముల సమేత లక్ష్మణ ఆంజనేయ స్వామి పంచలోహ విగ్రహాలను తయారు చేయించారు. ఈ క్రమంలో ప్రతిష్ట పూజల అనంతరం రాత్రి స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేపట్టి సుందరంగా తయారు చేసిన కళ్యాణ వేదికపై కళ్యాణోత్సవాన్ని అర్చకులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజలకు వందలాదిగా భక్తులు తరలివచ్చి కనువిందు చేశారు ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్నదానం చేశారు.

# కాణిపాకం గోశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఈవో పెంచల కిషోర్



**పూతలపట్టు కాణిపాకం ఏప్రిల్ 27 మనం న్యూస్** : శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు సోమవారం గోశాలను ఆలయం ఈవో పెంచల కిషోర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. శ్రీ స్వామి వారి దేవస్థానం గోశాలలు నందు ఈ గోవులకు వేసవికాలంలో ఎప్పటికప్పుడు దాన ప్రశుగ్రాస, నీరు, అందజేయాలని సిబ్బందికి సూచించారు, ఎండ తాపానికి వేడికి ఫ్యాన్లు, వెయ్యాలని సూచించారు, పరిశుభ్రంగా ఉంచుకోవాలని పశువుల డాక్టర్ పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఈ వెంకట నారాయణ, సూపర్డెంట్ వాసు, ఏఈలు శివాంజనేయులు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే ఇంధన కొరతకు కారణం ఎంపీ గురుమూర్తి

**రాష్ట్రంలో కృత్రిమ ఇంధన కొరతపై తిరుపతి ఆగ్రహం**



**తిరుపతి, ఏప్రిల్ 27,మనం న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతున్న పెట్రోల్, డీజిల్ కొరత పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి విమర్శించారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని పలు పెట్రోల్ బంకులను ఎంపీ స్వయంగా తనిఖీ చేసి పరిస్థితిని సమీక్షించారు. బంకుల వద్ద వాహనదారులు కిలోమీటర్ల మేర క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొనడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఎక్కడా ఇంధన కొరత లేదని కేంద్ర పెట్రోలియం శాఖ స్పష్టం చేసినప్పటికీ కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడటం అనుమానాస్పదమని ఎంపీ పేర్కొన్నారు. సివిల్ సప్లైస్ విభాగం పర్యవేక్షణ లోపం వల్లే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పొరుగు రాష్ట్రాల్లో ఇంధన సరఫరా సజావుగా కొనసాగుతుంటే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం బంకులు మూతపడటం వెనుక కారణాలను ప్రభుత్వం వెంటనే వెల్లడించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ అండదండలతోనే ఇంధనాన్ని అక్రమంగా మళ్లించి కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు అవకాశం కల్పిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇంధన సరఫరాను పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థకు 27 వినతులు.

**ఇంచార్జి కమిషనర్ శారదా దేవి**



**తిరుపతి, ఏప్రిల్ 27, మనం న్యూస్:** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 27 వినతులు వచ్చాయని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 23మంది వినతులు సమర్పించగా, 4 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తెలుగుగంగ నీరు సక్రమంగా పంపిణీ చేయాలని, లీలా మహల్ కూడలి వద్ద కాలువ కోసం తవ్వారు శుభ్రం చేయాలని, గొల్లవానిగుంటలో ఆక్రమనలను అపాలని, కోర్లగుంట శుభాష్ నగర్లో అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలని, లీలామహల్ సమీపంలో ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిష్కరించాలని, అన్నమయ్య హోటల్ వలన ఇబ్బందిగా ఉంది పరిసగకరించాలని, దోమలు ఎక్కువగా ఉన్నాయని, బిపిఎస్, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## 'డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి'కి 51 వినతులు



**తిరుపతి, ఏప్రిల్ 27:** ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీసులో సోమవారం ఉదయం నిర్వహించిన 'డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి' కార్యక్రమానికి 51 వినతులు అందాయని ఆ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ ఫైనాన్స్(ఎఫ్‌ఎసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, జె. రమణా దేవి, ఎం. మురళి కుమార్, కే. సంపత్ కుమార్, ఎస్. రమణ, జనరల్ మేనేజర్లు జగదీష్, చక్రపాణి, భాస్కర్ రెడ్డి, లత తదితరులు పాల్గొన్నారు.

# అవసరానికి ఇంధనం ఇవ్వలేని ప్రభుత్వం అవసరమా..?

**తిరుపతి నగరంలో తీరని పెట్రోల్, డీజల్ కష్టాలు**

**వాహనదారులతో ముచ్చటించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి**

**ప్రభుత్వ అసమర్థత వల్లనే ప్రజలకు తీరని కష్టాలు**

**ఇంధన కొరత తీర్చకుంటే ఉద్యమిస్తామని హెచ్చరిక**






**తిరుపతి ఏప్రిల్ 27 మనం న్యూస్:** ప్రజల అవసరానికి ఇంధనం ఇవ్వలేని ప్రభుత్వం అవసరమా..? తిరుపతి నగరంతో పాటు శివార్లలో పెట్రోల్ బంకులు మూతపడటం.. పెట్రోల్ స్టాకు వున్న బంకుల ముందు వాహన దారులు భారీగా క్యూకట్టారు.. పెట్రోల్ కష్టాలను కళ్లారా తిలకించేందుకు తిరుపతి ఎంపీ గురుమూర్తి, తిరుపతి, చంద్రగిరి, సత్యవేడు నియోజక వర్గాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు భూమన అభినయ్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, నూకతోటి రాజేష్‌లు వరదరాజ నగర్‌లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్దకు వెళ్లారు. అక్కడ పెట్రోల్ డీజల్ కోసం బారులు తీరిన వాహనదారులతో మాట్లాడగా ఇంతటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని తాము ఎన్నడూ చూడలేదని వాహన దారులు ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజల నిత్యావసరాల్లో ఒక్కటైన గ్యాస్, పెట్రోల్, డీజల్‌ను కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందంటే ఎలా బ్రతకాలో తెలియడం లేదన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో ఇంధన కొరత ఏర్పడటం వల్ల సుదూర ప్రాంతాల నుంచి తిరుమల వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. తిరుపతి నగర వాసులనే కాకుండా పెట్రోల్ కష్టాలు తిరుపతికి ఆనుకుని వున్న చంద్రగిరి నియోజక వర్గం నుంచి పల్లె ప్రజలను వేదిస్తోందన్నారు. ప్రతి నిత్యం నగరానికి తీసుకువచ్చే నిత్యావసర సరుకులైన పాలు, కూరగాయలు, ఇతరత్రా వస్తువులు అన్నీ ధరలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వందల పెట్రోల్ బంకులు స్టాక్ లేని కారణంగా మూతపడ్డాయని, అందుకు బాధ్యత వహించాల్సిన పాలకులు ఏసీ గదుల్లో కూర్చుని పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. పెట్రోల్, డీజీల్ నిత్యావసర వస్తువు అయినందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పరిస్థితి ఇలాగే వుంటే అతి త్వరలో ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిపోతుందని, ఆర్టీసీ బస్సులు, అంబులెన్స్‌లు సైతం ఆగిపోయే ప్రమాదం వుంటుందన్నారు. ఏపీకి ఆనుకుని వున్న తెలంగాణ, కర్ణాటక, తమిళ నాడు రాష్ట్రాల్లోని కనిపించని పెట్రోల్ కొరత ఒక్క ఏపీకి మాత్రమే ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదని, ఇందులో ఏదో మతలబు వుందన్న అనుమానం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం మొద్దు నిద్రను వదిలిపెట్టి ప్రజల కష్టాలను తీర్చేందుకు పెట్రోల్, డీజల్‌ను అందుబాటులోకి తీసుకు రావాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. అంతకు ముందు భూమన అభినయ్ రెడ్డి, నూకతోటి రాజేష్‌లతో పాటు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు మాట్లాడుతూ పెట్రోల్ బంకులు ముందు గంటల తరబడి బారులు తీరుతున్న వాహనదారుల కష్టాలను ఒక్కసారి పాలకులు గుర్తించాలన్నారు. ప్రజాగ్రహంకు గురవ్వక ముందే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని పెట్రోల్, డీజల్ అన్ని బంకుల్లో అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మే 31 లోపు 30 వేల కోట్ల బకాయిలు ఉద్యోగులకు చెల్లించాలి

**గూడూరు, సత్యవేడు, వెంకటగిరి ప్రాంతాల్లో 1000 కోట్ల అవినీతి జరుగుతోంది.**

**పారిశుద్ధ్య కార్మికులను బానిసలుగా చూడొద్దు. నెలకు రూ.30 వేల రూపాయలు వేతనం ఇవ్వాలి.**

**దేవలోక్, ట్రైడెంట్, ఒబెరాయ్ భూములు రద్దు చెయ్యాలి.**

**కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్.**

**తిరుపతి, ఏప్రిల్ 27, మనం న్యూస్:** అలిపిరిలో పునర్జన్మ పొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అలిపిరి దగ్గర 1000 కోట్ల రూపాయలు విలువైన భూములను ముగ్గురు కోటీశ్వరులకు, ఒక్కొక్కరికి ముప్పై ఎకరాలు టిటిడి భూములు కట్టబెట్టారని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ తెలిపారు. దేవలోక్, ట్రైడెంట్, ఒబెరాయ్ కి ఇచ్చిన భూములు నెల రోజుల లోపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం టీటీడీ పరిపాలన భవనం దగ్గర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి భారీ ధర్నా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతామోహన్ మీడియాతో మాట్లాడారు. టీటీడీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను బానిసలుగా చూస్తున్నారని మండిపడ్డారు. తిరుపతి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, టీటీడీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మధ్య వ్యత్యాసం ఏనుగుకు, కుందేలుకు ఉన్నంత తేడా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. టీటీడీలో పది పన్నెండు వేల రూపాయలు ఇచ్చి, వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని మండిపడ్డారు. టిటిడి పారిశుద్ధ కార్మికులకు రిస్క్ అలవెన్స్ ప్రతి నెలా పదివేల రూపాయలు ఇవ్వాలన్నారు. అలాగే నెలకు 20 వేల రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. శ్రీవారి మెట్టు మార్గంలో 32 మంది చిరు వ్యాపారులపై టీటీడీ విజిలెన్స్ దాడులు ఎక్కువైందన్నారు. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ, కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులపై టీటీడీ విజిలెన్స్ దాడులు ఆపాలన్నారు. పేదరికాన్ని నిర్మూలన అంటూ, పి4 అని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఇలాంటి దుర్మార్గాలు జరగడం శోచనీయమన్నారు. మహిళా కార్మికులపై కాంట్రాక్టర్ల మేనేజర్లు వేధింపులు మానుకోవాలన్నారు. 1958లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ౖా=జ అమలు చేశామన్నారు. గత ఎనిమిదేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీ ప్రకటించక పోవడం దారుణమన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. మే 31వ తేదీ లోపు 30 వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాలని కోరారు. అమరావతి తాత్కాలిక రాజధానిగా చరిత్రకెక్కుతుందన్నారు. తిరుపతి శాశ్వత రాజధానిగా నిలుస్తుందన్నారు. కర్నూలు, హైదరాబాద్, అమరావతి తాత్కాలిక రాజధానులు జాబితాలో చేరడం తథ్యమన్నారు. పంది కడుపున ఏనుగు పుట్టుతుందని బ్రహ్మంగారు ఏనాడో చెప్పారు. మొన్నెక్కడో పుట్టిందని విన్నాను. స్వామి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పిందల్లా జరిగిందని, తిరుపతి రాజధాని కావడం తధ్యమన్నారు. ఎవరూ ఆపలేరని చింతామోహన్ మరోసారి స్పష్టం చేశారు. లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి అమరావతిపై ఖర్చు చేస్తున్నారని, రైతుల నుంచి లక్ష ఎకరాలు భూములు తీసుకున్నారని, చంద్రబాబు మాటలు విని అమరావతి రైతులు ప్రమాదంలో పడొద్దని సున్నితంగా విజ్ఞప్తి చేశారు. సత్యవేడులో నెలకు ఇసుక 100 కోట్లు, గూడూరులో నెలకు 100 కోట్లు సిలికా, వెంకటగిరిలో నెలకు 100 కోట్లు రూపాయలు క్వార్ట్జ బయట ప్రాంతాలకు వెళ్తోందన్నారు. సంవత్సరానికి 1000 కోట్ల రూపాయలు అవినీతి జరుగుతోందని, ఈ అక్రమాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ కొరత మోడీ ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు. ఎప్స్టీన్ అనే ఒక బ్రోకర్ చేతిలో వైట్ హౌస్ చిక్కిందన్నారు. అందువల్లే యుద్ధం వచ్చిందన్నారు. భారతదేశంలో కూడా ఇద్దరు పెద్ద మనుషులు ఇరుక్కున్నారని ఆరోపించారు. రాబోవు ఆరు నెలల కాలంలో మనదేశంలో భారీ మార్పులు రావడం

# పన్ను చెల్లించని కాంట్రాక్టు క్యారేజి బస్సు స్వాధీనం

**తిరుపతి ఏప్రిల్ 27 మనం న్యూస్:** తిరుపతి జిల్లాలో ప్రయాణికుల భద్రత మరియు మోటర్ వాహన నియమ నిబంధనల పాటింపు దృష్ట్యా కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై రవాణా శాఖ అధికారులు నిత్యం విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో భాగంగా,సోమవారం చెన్నై నుండి జమ్మలమడుగు వైపు ప్రయాణిస్తున్న ఒక కాంట్రాక్ట్ క్యారేజీ బస్సును తనిఖీ చేయగా, ఆ వాహనం ఆల్ ఇండియా పర్మిట్‌కు సంబంధించిన పన్ను చెల్లించకుండా నడుపుతున్నట్లు గుర్తించబడింది.ఈ నేపథ్యంలో, మోటార్ వాహన తనిఖీ అధికారి అతికా నాజ్ తక్షణమే స్పందించి, సంబంధిత నిబంధనల ప్రకారం వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆ వాహనంపై పన్ను మరియు పెనాల్టీ కలిపి మొత్తం రూ. 2,69,000/- విధించబడింది. భువనేశ్వర్ నుండి బెంగళూరు వెళు ̱న్నమరో ట్రావెల్స్ బస్సు స్పీడ్ గవర్నర్ ని ట్యాంపరింగ్ చేశారని గుర్తించి మోటర్ వాహనాల తనిఖీ అధికారి ఆంజనేయ ప్రసాద్ స్వాధీనం చేసుకున్నారు. ఈ నెలలో ఇప్పటివరకు చెన్నై, బెంగళూరు, విజయవాడ, హైదరాబాదు వంటి ప్రధాన నగరాల నుండి తిరుపతి




మీదుగా ప్రయాణిస్తున్న సుమారు 1750 బస్సులను తనిఖీ చేయడం జరిగింది. వీటిలో 95 వాహనాలపై మోటార్ వాహన చట్టం మరియు సంబంధిత నియమ నిబంధనల ఉల్లంఘనలకు గాను వాహన తనిఖీ రసీదులు నమోదు చేయబడినవి. ఇప్పటివరకు ఈ తనిఖీల ద్వారా మొత్తం రూ. 10 లక్షలకుపైగా పన్ను మరియు అపరాధ రుసుములు విధించబడినవి. ఈ తనిఖీలలో పాల్గొన్న తిరుపతి జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారులందరినీ ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ అభినందించారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఇటువంటి వాహన తనిఖీలు నిరంతరంగా కొనసాగించబడతాయని ఆయన తెలిపారు. రవాణా నిబంధనలు పాటించని వాహనాలపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. వాహన యజమానులు, ఆపరేటర్లు అన్ని పత్రాలు, పన్నులు సక్రమంగా చెల్లించి, నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపవలసిందిగా సూచించారు.

# భవిష్యత్తు విద్యకు బలమైన పునాది అంగన్వాడి - ఐసిడిఎస్ పిడి

**సృజనాత్మకంగా పిల్లలకు బోధించాలి - డీఈఓ**

**తిరుపతి ఏప్రిల్ 27 మనం న్యూస్:** తిరుపతి జిల్లాలో పాఠశాల విద్యాశాఖ మరియు మహిళా అభివృద్ధి & శిశు సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలలో కార్యక్రమం భాగంగా "స్కూల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (ఎస్ఎఎల్ టి )" ప్రోగ్రామ్ కింద జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికేట్ కోర్సు (2సంవత్సరాల)లో భాగమైన డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ (డిఆర్పీ లు)కు 6 రోజుల రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం మెడ్జీ స్కూల్, సి. రామాపురం రోడ్, తిరుపతి రూరల్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంతాబాయి మాట్లాడుతూ, చిన్నపిల్లల సమగ్ర అభివృద్ధికి ఇసిసిఇఅత్యంత కీలకమని పేర్కొన్నారు. అంగన్‌వాడి కేంద్రాలలో పిల్లలకు నాణ్యమైన ప్రాథమిక సంరక్షణతో పాటు అభ్యాస వాతావరణం కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు విద్యకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా డిఆర్పీ లు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకొని, మండల స్థాయిలో అంగన్‌వాడి కార్యకర్తలకు సమర్థవంతమైన శిక్షణ అందించాలని సూచించారు. ముఖ్యంగా ఆట ఆధారిత బోధన, అనుభవాత్మక అభ్యాసం, సమగ్ర శిశు అభివృద్ధి వంటి అంశాలను ప్రాముఖ్యంగా అమలు చేయాలని ఆమె ఆదేశించారు. ఈ ప్రారంభ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ ముఖ్య అతిథిగా హాజరై డిఆర్పీలు ను ఉద్దేశించి మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలోనే పిల్లలకు పఠన, లెక్కల ప్రాథమిక



నైపుణ్యాలు బలంగా ఉండటం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. అలాంటి పునాది బలంగా ఉంటే విద్యార్థుల భవిష్యత్తు విద్యాభ్యాసం సులభతరం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ శిక్షణా కార్యక్రమం ఉపాధ్యాయుల నైపుణ్యాలను పెంపొందించి, బోధనను మరింత సృజనాత్మకంగా మరియు ఫలప్రదంగా మార్చే ఒక ముఖ్యమైన కార్యక్రమమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డిఆర్పీలు అందరూ శిక్షణలో చురుకుగా పాల్గొని, 6 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి, నేర్చుకున్న అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ జిల్లా అధికారి వసంతాబాయి,నోడల్ ఆఫీసర్ శ్రీమతి ఏ. వాసంతి సమగ్ర శిక్ష ఎ.ఎం.ఓ చంద్ర శేఖర్ నాయుడు, కె.ఆర్. పి దేవేంద్ర,సంబంధిత అధికారులు, శిక్షణ నిపుణులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోండి

**ఏ పి ఎం సాంబశివ**

**రామసముద్రం, ఏప్రెల్ 27 మనం న్యూస్ :** రామసముద్రం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏ పీ ఎం సాంబశివ ఆధ్వర్యంలో సోమవారం 2026-27సంవత్సరం వార్షిక ఆదాయ జీవనోపాదుల ప్రణాళిక మరియు డ్రగ్స్ మహమ్మారీ పై డ్వాక్రా సంఘ సభ్యులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాలు సభ్యులు బ్యాంకులలో రుణాలు పొందిన తరువాత వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చేసుకోవాలని, ముందు మాదిరి పది మంది గ్రూప్ సభ్యులు కలిసి వస్తే బ్యాంక్ వాళ్ళు రుణాలు ఇచ్చేవారని ఇప్పుడు ఆ వెసులుబాటులేదని,ఒక సభ్యురాలకు లోన్ మంజూరు చేయడం జరుగుతుందని,పొదుపు సంఘ సభ్యులు ఆవులు, వ్యాపారాలు నిర్వహిస్తామని బ్యాంక్ వారికి తెలియజేయాలని వారు గ్రామాలకు విచ్చేసి వీరికి వ్యవసాయ భూమి ఉందా, వ్యాపారం చేయడానికి అర్హతలు విచారణ చేసి అటు తరువాత లోన్ మంజూరు చేయడం జరుగుతుందని సంఘ సభ్యులకు తెలియజేసారు, ముఖ్యంగా డ్రగ్స్ మహమ్మారీ వల్ల రంగుల కలలతో సాగిపోవాల్సిన యువత ప్రస్తుతం మత్తు ఊబిలో కూరుకుపోతుందని, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన వయస్సులో మత్తుకు బానిసవుతున్నారని, ఒకప్పుడు మహానగరాలకే పరిమితమైన మాదక ద్రవ్యాల వినియోగం నేడు పల్లెలకు కూడా ఎగబాకు తొందన్నారు .ప్రధానంగా 20 నుంచి 35 ఏళ్లలోపు ఉన్న యువతే ఎక్కువగా గంజాయి బానిసలవుతున్నారని, మాదక ద్రవ్యాల కట్టడిపై సీరియస్ గా ఉన్న కూటమి ప్రభుత్వం, ఇప్పటికే పలు రకాలగా వాటిపై యుద్ధం ప్రకటించిందని, ఇక ఏపీ విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేక క్లబ్ (ఈగల్ )ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న విషయం విదితమే కాగా ఇప్పుడు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కోసం అన్ని విద్యాసంస్థల్లో ఈగల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు, గ్రామాలు, పట్టణాల్లో డ్రగ్స్ జోలికి వెళ్లకుండా యువత,ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఏ పీ ఎం సాంబశివ, డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష

**- రూ.6లక్షల జరిమానా**

**తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**



**తిరుపతి క్రైమ్, ఏప్రిల్ 27,మనం న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి సోమవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 18/2016 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ ఫారెస్ట్ బీటు, చామల రేంజ్ అటవీ పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, విల్లుపురం జిల్లా శంకరాపురం కు చెందిన మణి, కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ కులశేఖర్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# కార్మిక హక్కులపై జరుగుతున్న దాడిని ఐక్యంగా ఎదుర్కొందాం...

**ఎఐటియుసి రాష్ట్ర మహాసభలలో**

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నరసింగరావు సంఘీభావ సందేశం**




**తిరుపతి, ఏప్రిల్ 27, మనం న్యూస్:** కార్మిక హక్కులపై జరుగుతున్న దాడిని ఐక్యంగా ఎదుర్కొందామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. ఎఐటియుసి రాష్ట్ర 18వ మహాసభలు తిరుపతిలో ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి.తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో సోమవారం నాటి ఉదయం జరిగిన ప్రతినిధుల ప్రారంభ సభలో సిహెచ్ నర్సింగరావు పాల్గొని సంఘీభావ సందేశం తెలిపారు. ఈ సందర్భంగా నరసింగరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకి వత్తాసు పలుకుతూ కార్మికోద్యమానికి ద్రోహం చేశారని అన్నారు. నంద్యాలలో ఇటీవల జరిగిన సిఐటియు రాష్ట్ర మహాసభలు ఇదే అంశాలపై సమగ్రంగా చర్చించాయని వివరించారు. లేబర్ కోడ్ ల పేరిట కార్మిక వర్గం వందేళ్ళ కిందట సాధించుకున్న అనేక హక్కులను పాలక పార్టీలు కాలరాస్తున్నాయని విమర్శించారు. కార్మిక వర్గాన్ని, వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే పద్ధతులు అనుసరిస్తున్నారని విమర్శించారు. బిఎంఎస్ లాంటి సంఘాలు పాలకపక్షాలను సమర్థించే వైఖరిని చేపట్టాయని ఇలాంటి సంఘాలు కాలగర్భంలో కలసిపోక తప్పదని హెచ్చరించారు. సత్యవేడులోని శ్రీ సిటీ కేంద్రంగా చంద్రబాబు నాయుడు పారిశ్రామికవేత్తల పట్ల తాము అనుసరిస్తున్న విధానం గురించి ప్రకటించారని... ఈజ్ ఆఫ్ డూయింగ్ కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ తమ విధానమని అన్నారని గుర్తు చేశారు. కేరళ రాష్ట్రం నుంచి మోసాలకు పాల్పడుతున్న లులూ లాంటి సంస్థలను తరిమి వేస్తే చంద్రబాబు ఎకరా 99 పైసలకే భూములను వారికి కట్టబెడుతున్నారని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరించడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శతవిధాలుగా ప్రయత్నం చేస్తున్నదని, కార్మికులు ఐక్యంగా ఎదుర్కోవడం వల్ల ఒక్క శాతం కూడా ప్రైవేటీకరించలేని స్థితికి కేంద్రం చేరుకున్నదని గుర్తు చేశారు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ కార్మికోద్యమం ఐక్యంగా పాలక పార్టీల విధానాలను ఎదుర్కొంటే అత్యున్నత ఫలితాలు సాధించవచ్చని అన్నారు. రానున్న రోజులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు సమైక్యంగా ఎదుర్కునేందుకు మరింత ఐక్యంగా కలిసి పనిచేద్దామని నర్సింగరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్ అధ్యక్షత వహించగా జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌరు అమరావతి ఉద్యోగ జేఏసీ నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జల ఆదర్శం.. యల్లంపాటి దాతృత్వం

**- ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేసిన కోటేశ్వరబాబు**



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 27,మనం న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళుతున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకున్నారు. ఆ కుటుంబంతోనున్న సన్నిహితం నేపథ్యంలో ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి సూచనలతో వేసవి ఎండల నుంచి ఉపసమనం కోసం మజ్జిగ పంపిణీకి ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, సీనియర్ జర్నలిస్టు, ఏపీడబ్ల్యుజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు శ్రీకారం చుట్టారు. వారంలో మూడు రోజులు ఈ పంపిణీ చేయాలని నిర్ణయించి సోమవారం పట్టణంలోని వెంకటగిరి బస్టాండ్, బీపీ అగ్రహారం కూడలి, అక్కుర్తి ఆటో స్టాండ్ తదితర ప్రాంతాల్లోని ప్రయాణికులకు, పాదచారులకు ఆయన మజ్జిగ పంపిణీ చేశారు. సుమారు 525 మందికి ఈ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జాబ్ మేళాల ద్వారా ఎంతో మందికి ఎమ్మెల్యే ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. మరోపక్క ఆధ్యాత్మిక కేంద్రానికి అందాలు అద్దుతూ మోడల్ టౌన్ గా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఆ మేరకు అభివృద్ధిని పరుగులు తీయిస్తూ సేవా భావం కలిగిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ మేరకు ఈ వేసవి రీత్యా ఎండల నుంచి ఉపసమనం కోసం శ్రీకాళహస్తీశ్వరుని భక్తులకు, ప్రయాణికులు, పాదచారులకు, విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రతి శనివారం, ఆదివారం, సోమవారం ఈ పంపిణీకి చేయనున్నట్లు వివరించారు. భగవంతుడు ప్రతి ఒక్కరిలో ఉన్నాడని తోటి వారికి నిస్వార్థంగా సేవలు అందిస్తే భగవంతున్ని ఆరాధించినట్లేనని పేర్కొన్నారు. నేను అనే భావన లేకుండా చేసే సేవే నిస్వార్థ సేవ అని అదే మానవ పరమార్థం కావాలని అకాంక్షించారు. ప్రతి మనిషి జీవితంలో ప్రేమ, నిజాయితీ, సిస్వార్థ సేవ అనే మూడు అంశాలు ముఖ్యమైనవిగా చెప్పారు. వీటిని ఆచరణలో పెట్టగలిగితే భగవంతుని ఆశీస్సులు తప్పకుండా లభిస్తాయని తెలిపారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నేత సాలపాక్షి నవీన్, పవన్, పురుషోత్తం రాయల్ ,తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వే ద్వారా రైతులకు మేలే జరుగుతుంది

**తహసీల్దార్ అజారుద్దిన్**



**రామసముద్రం, ఏప్రిల్ 27 మనం న్యూస్ :** రీసర్వే ద్వారా రైతులకు మేలే జరుగుతుందని రామసముద్రం తహసీల్దార్ మహ్మద్ అజారుద్దిన్ అన్నారు. రైతుల భూములు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రీసర్వే చేసి పట్టాదారు పుస్తకాలు ఇవ్వడం ద్వారా సమస్యలు పూర్తిగా తొలిగి పోతాయని తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ స్వర్ణ గ్రామ కార్యాలయంలో రీసర్వే పై అవగాహన సదస్సు, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ రైతులు రీ సర్వే సిబ్బందికి సహకరించి తమ భూములను సర్వే చేయించుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్,ఆర్ ఐ వసీమ్, డి టి భువనేశ్వరి,మండల సర్వేయర్ నరేంద్ర, వి ఆర్ ఓ లు జగదీశ్, రెహ్మాన్, హరీష్ పంచాయతీ సెక్రటరీ రెడ్డెమ్మ , డిజిటల్ అసిస్టెంట్ రెడ్డిశేఖర్,టి డి పి నాయకులు రైస్ మిల్ వెంకటరమణా రెడ్డి,టిడిపి నాయకులు మాలమహా నాడు అధ్యక్షులు కృష్ణప్ప,వి ఆర్ ఏ హరినాథ్, రైతులు పాల్గొన్నారు.

# డీజిల్, పెట్రోల్ కొరతను పరిష్కరించండి

**తిరుపతిలో సీపీఐ నేతల వినూత్న నిరసన:హాజరైన నారాయణ,జి.ఈశ్వరయ్య**



**తిరుపతి ఏప్రిల్ 27 మనం న్యూస్:** ఏపీలో పెట్రోలు, డీజిల్ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జాతీయ కమిటీ కంట్రోల్ మిషను ఛైర్మన్ డాక్టర్ కే నారాయణ, రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండు చేశారు.తిరుపతిలో సోమవారం సీపీఐ నేతలతో కలసి పెట్రోలు బంకుల వద్ద వారు నిరసన తెలిపారు. అంతకు మునుపు నగరంలోని వైఎస్ఆర్ విగ్రహం నుంచి తిలక్ రోడ్డులోని పెట్రోలు బంకు వరకు పెట్రోలు లేని ఆటో లాగుతూ వినూత్న నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా కే నారాయణ మాట్లాడుతూ.రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత విపరీతంగా పెరిగిపోయి, వాహనదారులు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంది. తిరుపతి వంటి నగరంలో కూడా ఈ స్థాయి స్కార్సిటీ ఉండటం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. ఇంధన కొరత వస్తుందని ముందే తెలిసినప్పటికీ, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మోదీ బానిసగా వ్యవహరిస్తుంటే, మోదీకి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బానిసగా మారి భజన చేస్తున్నారు. ఈ భజనలో పడి ప్రజల కష్టాలను, భవిష్యత్తు అవసరాలను ప్రభుత్వం విస్మరించడం రాష్ట్ర ప్రజల దురదృష్టకరం. కేవలం వాహనదారులే కాకుండా, రైతాంగం కూడా డీజిల్ దొరక్క అల్లాడిపోతున్నారు. ట్రాక్టర్లు నడవక, ముఖ్యంగా రాయలసీమలో నిమ్మ తోటలకు నీళ్లు పోయలేక చెట్లు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. గోదావరి డెల్టా రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంధనం, గ్యాస్ కొరత కారణంగా హోటళ్లు, చిన్న తరహా పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి ఇళ్లకు వెళ్ళిపోతున్నారు" అని నారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతను తక్షణమే నివారించాలని సీపీఐ తరపున నారాయణ డిమాండ్ చేశారు. ఈ సమస్యపై రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ అనుబంధ ప్రజా సంఘాలు, రైతులు, కార్మికులు, విద్యార్థి యువజనులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామని ఆయన హెచ్చరించారు.

**ఇంధన సమస్యను పరిష్కరించండి- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**

అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ... "రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రమై వాహనదారులు, రైతులు అల్లాడిపోతుంటే ప్రభుత్వం మొద్దునిద్ర పోతోంది. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత విపరీతంగా పెరిగిపోయింది. వాహనదారులు గంటల తరబడి బంకుల వద్ద క్యూ లైన్లలో నిలబడాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంది. తిరుపతి వంటి మహానగరంలో కూడా ఇంధనం దొరకని పరిస్థితి ఉందంటే పరిపాలన ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కేవలం సమీక్షలకే పరిమితమైంది. కొరత వస్తుందని ముందే తెలిసినా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమైంది. ఒకపక్క ప్రభుత్వం కొరత లేదని ప్రకటనలు ఇస్తోంది కానీ, క్షేత్రస్థాయిలో బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తున్నాయి. కేవలం వాహనాలే కాదు, వ్యవసాయ రంగం కుదేలైంది. గోదావరి డెల్టాలో సాగు పనులు ఆగిపోయాయి. రాయలసీమలో డీజిల్ లేక ట్రాక్టర్ల ద్వారా నీళ్లు పోయలేక నిమ్మ తోటలు ఎండిపోతున్నాయి. అన్నదాతలు కళ్లముందే పంట ఎండిపోతుంటే కన్నీరు పెడుతున్నారు. ఇంధన కొరత వల్ల రవాణా వ్యవస్థ స్తంభిస్తోంది. దీనివల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయి. గ్యాస్ కొరతతో హోటళ్లు, చిన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఫలితంగా వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి భజన చేయడంలో ఉన్న శ్రద్ధ చంద్రబాబుకు ప్రజల కష్టాల మీద లేదు. ఇప్పటికైనా ఈ ఇంధన సమస్యను అత్యవసర పరిస్థితిగా గుర్తించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని గుజ్జుల ఈశ్వరయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ హరినాథ్ రెడ్డి, జగదీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , ఏ రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, విశ్వనాథ్ , ఉదయ్, చలపతి, రవి, ప్రజా సంఘాల నాయకులు శివారెడ్డి, ఎన్ డి రవి, రాజా, శివ, మంజుల, శ్రీరాములు, గోవిందస్వామి, ప్రవీణ్, నాగరాజు, చారులత తదితరులు పాల్గొన్నారు.

## 28నసాయి సుధ హాస్పిటల్ ఉచితంగా బి. యమ్. డి. పరీక్షలు

**తిరుపతి ఏప్రిల్ 27 మనం న్యూస్:** స్థానిక రెడ్డి రెడ్డి కాలనీలో ఉన్న శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇంటాస్ ఫార్మా కంపెనీ ముంబై వారి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచితంగా ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సాయి సుధా మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఎముకలు కీళ్లు నరాల వైద్య నిపుణులు డాక్టర్ బద్దెల సుకుమార్ సోమవారం తెలియజేశారు. ఈ వైద్య శిబిరం ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నగరంలో అనధికార పోస్టర్లు అతికిస్తే చర్యలు: కమిషనర్



**చిత్తూరుఏప్రిల్ 27మనంన్యూస్ :** చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో అనుమతి లేకుండా అతికించే అనధికార పోస్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో అనుమతి లేకుండా పోస్టర్లు అతికించే వ్యక్తులు, సంస్థలు, ఏజెన్సీలపై ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు, కాంపౌండ్ గోడలు, రోడ్డు డివైడర్లు, ఇతర ప్రజా భవనాల గోడలపై అనుమతి లేకుండా పోస్టర్లు అతికించడం చట్ట విరుద్ధమన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రాంగణాలను శుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని, పోస్టర్లు అతికించడం ద్వారా నగర సౌందర్యాన్ని దెబ్బతీసే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## అన్నమయ్య జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక




**మదనపల్లె, ఏప్రిల్ 27,మనం న్యూస్ :** మదనపల్లిలో ఉన్న ఎంజి గ్రాండ్ నందు అన్నమయ్య జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ సభ్యులు నీలాద్రి,పవన్ కుమార్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ నియమించిన ఎన్నికల అధికారి మహేంద్ర నాయక్ చే నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశం పారదర్శకం గా జరిగినది.ఎంపికైన కార్యవర్గం వివరాలు. ఛైర్మెన్ గా రాజు రామ్మోహనరెడ్డి,గౌరవ అధ్యక్షులు గడ్డం సాగర్, గౌరవ సలహాదారుగా డాక్టర్ జాన్ క్రిస్టోఫర్ .అధ్యక్షులుగా దిలీప్ కుమార్,కార్యదర్శి గా మురలీధర్,కోశాధికారి గా నరేష్ బాబు,వైస్ ప్రెసిడెంట్ జాన్ కమలేష్, చంద్రకళ,జాయింట్ సెక్రెటరీలుగా మహేంద్ర నాయక్,మహేంద్ర సభ్యులుగా మంజుశ్రీ, శైలజ, స్పోర్ట్స్ కోటా సభ్యులుగా అబ్రహం, లత ,అథ్లెటిక్ కమిటీ మెంబర్లుగా కిరణ్ కుమార్, శ్వేత,అంజనప్ప, బాలాజీ, నవీన్ లు ఎంపికయ్యారు. ఎంపికైన కార్యవర్గం 2సంవత్సరాల ఫుట్ బాల్ క్రీడ అభివృద్ధి లో పాలుపంచుకుంటుందని, ప్రతిష్టాత్మకం గా లెజెండ్స్ లీగ్ జరుపుతామని తెలిపారు. ఎంపికైన కార్యవర్గానికి కార్యదర్శి మురళీధర్ శుభాకాంక్షలు తెలియజేశారు.౦

## వేమూరు రాధాకృష్ణపై చర్యలు ఎందుకు తీసుకోరు..?

**అసభ్యకర ప్రసారాలు చేయడం మీకు కనిపించలేదా..?**

**వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడతారా..?**

**తిరుపతిలో అదనపు ఎస్పీకి వైఎస్ఆర్‌సీపీ నేతల ఫిర్యాదు**



**తిరుపతి ఏప్రిల్ 27 మనం న్యూస్:** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛైర్మన్ వేమూరి రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్‌సీపీ నాయకులు తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, తిరుపతి ఎంపీ గురుమూర్తి కలిసి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ నాయకుల కుటుంబ సభ్యులపై అసభ్యకర రాతలు, అభ్యంతరకర ప్రసారాలు జరిగినప్పటికీ రాధాకృష్ణపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈనెల 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు లేకపోవడాన్ని తప్పుబట్టారు. దీనిని కేవలం చట్టపరమైన అంశంగా కాకుండా, ప్రభుత్వ వైఖరిపై రాజకీయ సంకేతంగా వారు అభివర్ణించారు. కూటమి పార్టీల సోషల్ మీడియా వేదికల్లో వైఎస్ఆర్‌సీపీపై విమర్శలు వచ్చినప్పుడు చర్యలు తీసుకోక పోవడం, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలపై వెంటనే కేసులు నమోదవుతున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారం చట్టం అమలులో పోలీసుల సమానత్వంపై సందేహాలు రేకెత్తిస్తోందన్నారు. తిరుపతి, చంద్రగిరి, గంగాదరనెల్లూరు, సత్యవేడు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు భూమన అభినయ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, కృపాలక్ష్మీ, రాజేష్‌లు పాల్గొన్నారు. చట్టం అందరికీ సమానంగా అమలవ్వాలంటే ఇటువంటి అంశాల్లో కూడా సమానంగా స్పందించాలని సూచించారు. ఈ పరిణామం తిరుపతి జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసింది.

## నిబంధనల మేరకే పెట్రోల్ సరఫరా చేయాలి. తాసిల్దార్ పార్వతి



**చౌడేపల్లి ఏప్రిల్ 27 మనం న్యూస్ :** ప్రభుత్వ నిబంధనల మేరకు పెట్రోల్ డీజిల్ ను సరఫరా చేయాలని తాసిల్దార్ పార్వతి అన్నారు సోమవారం స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో సోదాలు నిర్వహించారు ప్రస్తుత పరిస్థితులలో పెట్రోల్ బంకులు నిలువలు ఉండాలని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు ముఖ్యంగా క్యాన్లు బాటిళ్లకు పెట్రోల్ డీజిల్ ఇవ్వరాదన్నారు ప్రభుత్వం చెప్పిన విధంగా వాహనాలకు పెట్రోల్ పట్టాలని ఆమె సూచించారు కారుకు 15 లీటర్లు లారీకి 50 లీటర్లు బస్సుకు 100 లీటర్లు స్కూటర్కు రెండు లీటర్లు పెట్రోలు డీజిల్ను పట్టాలని ఆమె నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు అనంతరం పెట్రోల్ పంపును తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భరత్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## చౌడేపల్లి గోసలకూరపల్లి లోని సీతారాములకు ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి ఏప్రిల్ 27 మనం న్యూస్ :** చౌడేపల్లి మండలం గోసల కురుపల్లి లో వెలిసిన సీతారాము లకు పేద పండితుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. సోమవారం మోహిని ఏకాదశి పురస్కరించుకుని సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాములకు వేద పండితులు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే శ్రీ అభీష్టత మృత్యుంజయశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ కందల లక్ష్మణరావు వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబీకులు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఆలయానికి గంటను విరాళంగా ఇచ్చారు

## టిబి లేని సమాజాన్ని నిర్మిద్దాం

**డాక్టర్ రాధా మాధవి.**



**పీలేరు ఏప్రిల్ 27మనం న్యూస్ :** శరీరంలో టీబీ వ్యాధిని కనుగొనే వైద్య ఆరోగ్య నిపుణులకు ఎక్రే ఉత్తమ సాధనమని రేగళ్ల పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ రాధామాధవి అన్నారు.టిబి ముక్తభారత్ అభియాన్ 100 రోజులు కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీనాథపురం కాలనీ ప్రాథమిక పాఠశాల లో కార్యక్రమం నిర్వహించినారు. సుమారు వందమంది కి ఎక్రే మొబైల్ తీసారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధా మాధవి మాట్లాడుతూ క్షయవ్యాధి కనుగొనడానికి ఆధునిక పద్ధతి అని 18 సంవత్సరాలు దాటిన వారందరూ ఎక్స్ రే చేయించుకోవాలని ఇది ప్రభుత్వం కల్పించినటువంటి ప్రతిష్టాత్మక మొబైల్ ఎక్రే విధానమనితెలియజేస్తూ ప్రజలందురు సద్వినియోగపర్చుకోవాలని ముఖ్యంగా టీబీ లక్షణాలు రాత్రి వేళలో జ్వరంరావడం, గళ్ళతో కూడిన దగ్గు ఎడతెరిపిలేకుండా, వారం రోజులు ఉండడం ఆకలి మందగించడం బరువు తగ్గడం చాతిలో నొప్పి వంటి లక్షణాలతో కూడిన అనుమానిత ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సరస్వతి, హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణమ్మ ఆరోగ్య పర్యవేక్షకులు రాజామణి, చిన్నప్ప క్షయ వ్యాధి పర్యవేక్షకులు మోహన్,పవన్, ఆరోగ్య కార్యకర్తలు ద్రాక్షాయని రమాదేవి మనోహర్ శివప్రసాద్ ఎం ఎల్ హెచ్ పి లు సుస్మిత, కవిత, నిషిత, అమ్మాజీ,నాగప్రణిత ఆశా కార్యకర్తలు సుమలత నందిని,రేణుక, లక్ష్మీదేవి, శ్రీదేవి, ఎల్లమ్మ, వీరాకుమారి, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చౌడేపల్లి శ్రీ మృత్యుంజయశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగాకన్నుల పండుగల పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం



**చౌడేపల్లి ఏప్రిల్ 27 మనం న్యూస్ :** స్థానిక మృత్యుంజయశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా సోమవారం ఆలయంలో జరిగిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం కన్నుల పండుగలా జరిగింది ఉదయాన్నే ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు హోమాధి కార్యక్రమాలు నిర్వహించారు రాత్రి పరమేశ్వరుల కళ్యాణోత్సవం జరిగింది ఈ ఉత్సవానికి జంగం శంకరప్ప అల్లుడు శివశంకర్ కుటుంబ సభ్యులు ఉభయదారుల వ్యవహరించారు కళ్యాణోత్సవం తర్వాత మజారా రెడ్ల ఆధ్వర్యంలో పరమశివుడు ఏనుగు వాహనంపై పూరేగాడు బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు

## అనుపల్లె ప్రత్యేక అధికారిగా పులి రాంసింగ్ బాధ్యతలు స్వీకరణ

**ప్రత్యేక అధికారి పులి రాంసింగ్ కు సత్కారం, అభినందనలు**





**రామచంద్రపురం :** మండలంలోని అనుపల్లె పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో పులిరాం సింగ్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో పులిరాం సింగ్ను మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, సచివాలయ సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువులతో సత్కరించి , అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, ప్రజా ఆరోగ్యంపై మొదట ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని గ్రామాల్లో పర్యటించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంతల వెంకటేష్ నాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, అక్కా దేవరాజులు , పి చిట్టిబాబు, యారం జవహర్ రాయల్, గుర్రం దేవరాజు రెడ్డి, బండి లీలా ప్రకాష్ రెడ్డి, పచ్చర్ల జగదీష్, జి మహేష్ రాయల్, బీసీ సెల్ నాయకుడు కుమార్, గుర్రం నరేష్, కే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన కొరతకు తావులేదు!..

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**పీలేరులో పెట్రోల్ బంక్‌లను విస్తృతంగా ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి.**



**పీలేరు ఏప్రిల్ 27మనం న్యూస్ :**జిల్లాలో ఇంధన కొరత లేదని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం పీలేరు ఓ.వి.ఆర్ పెట్రోల్ బంకును పరిశీలించి ఇంధన అందుబాటుపై వివిధ పెట్రోల్, డీజిల్ బంకులను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీలు నిర్వాహకులతో పలు అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. పెట్రోల్ బంక్ కార్యకలాపాలు, బంక్‌లో ఉన్న స్టాక్ పరిమాణం, వినియోగదారుల క్యూ లైన్ పరిస్థితిని సమీక్షించారు. ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు భారీ వాహనాలకు సరఫరా అవుతున్న ఇంధన పరిమాణంపై ఆరా తీశారు. స్టాక్ అందుబాటులో ఉన్నప్పటికీ 'ఇంధనం లేదు' అని చెప్పి వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నారా అనే అంశంపై అక్కడికి వచ్చిన వాహనదారులతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎలాంటి సమస్యలు లేవని బంక్ నిర్వాహకులు, వినియోగదారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోల్ బంకుల వద్ద రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది సమన్వయంతో పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల వద్ద ఇంధన సరఫరా సక్రమంగా కొనసాగేందుకు రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్, ఎస్పీలు అధికారులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ తహసిల్దార్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపాలెంలో తీరిన త్రాగునీటి దాహం..

**ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల**



**రేణిగుంట మనం ప్రతినిధి ఏప్రిల్ 27:** మండల పరిధిలోని ఎల్లమండ్యం పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచార సమయంలో గ్రామస్తులు తన దృష్టికి తెచ్చిన ప్రధాన సమస్యను నేడు పరిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**సంక్షేమానికి సరికొత్తగా 'సీఎస్ఆర్' నిధులు**

మండల అభివృద్ధిలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను నేరుగా ప్రజా సంక్షేమం కోసం వినియోగిస్తున్నామని తెలిపారు.మల్లాడి డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో ఈ వాటర్ ప్లాంట్‌ను నిర్మించినట్లు పేర్కొన్న ఆయన, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మండలంలో ఎక్కడైనా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తామన్నారు.

ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్న రేణిగుంట అండర్ బ్రిడ్జ్ సమస్యను కూడా త్వరలోనే కొలిక్కి తెస్తామని ఎమ్మెల్యే బొజ్జల భరోసా ఇచ్చారు. ఈ విషయంలో ఇప్పటికే సంబంధిత అధికారులతో చర్చించామని, సాంకేతిక ఇబ్బందులను తొలగించి పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నియోజకవర్గవ్యాప్తంగా జరుగుతున్న ప్రతి అభివృద్ధి పని పారదర్శకంగా ఉంటుందని, ప్రజల కళ్ళకు కట్టినట్లుగా వివరాలను బహిర్గతం చేస్తూ ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు.తాగునీటి సమస్య తీరడంతో కొత్తపాలెం ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం సంక్షేమ పథకాలతో పరుగులు పెడుతోందని, ప్రజా అవసరాలే ప్రాధాన్యతగా తమ పాలన సాగుతుందని ఈ సందర్భంగా నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రేణిగుంట మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా,సుబ్రహ్మణ్యం రెడ్డి, శేషాద్రి ,బుజ్జి నాయుడు, కాపి రెడ్డి నడుముని రెడ్డి, సాంబయ్య, వీరేంద్ర, భాస్కర్ రెడ్డి, డి పుష్పనాదన్, ఉదయ్ కుమార్ , కన్నా రెడ్డి వారితోపాటు వివిధ శాఖల అధికారులు మరియు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.